# పత్రికా ప్రకటన

05.12.2020

ద్రావిడ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో "రూరల్ మేనేజిమెంట్ పాఠ్యప్రణాళిక" అన్న అంశంపై ఒక్క రోజు కార్యశాలను నిర్వహించారు. శనివారం ఆన్‌లైన్ గూగులమీట్ ద్వారా కమిటీ హాలులో నిర్వహించిన ఈ కార్యశాలలో ముఖ్య అతిథిగా వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ... కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగం మరియు మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ వారు సంయుక్తంగా ఈ కార్యశాలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యశాల యొక్క ఉద్దేశాలు విద్యార్థులకు భవిష్యత్తులో ప్రయోజనకరంగా ఉంటుందని మరియు ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన, నిర్వహణ, విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై ఈ కార్యశాల మంచి అవగాహన కల్పిస్తుందన్నారు.

అదేవిధంగా ఈ కార్యశాల ముఖ్య ఉద్దేశాలైన రూరల్ మేనేజిమెంట్ పాఠ్య ప్రణాళికను బిబిఎ, ఎంబీఏ (రూరల్ మేనేజిమెంట్) వారికి పరిచయం చేయడం, వివిధ బోధనా పద్ధతులను 'కేస్ స్టడీస్' ద్వారా విపులీకరించడం, రూరల్ మేనేజిమెంట్ రంగంలో విద్యార్థులకు వివిధ వ్యాపార అవకాశాల గురించి వివరించడం వంటి వాటిపై వక్తలు ప్రసంగించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా డా.డబ్ల్యు.జి.ప్రసన్న కుమార్, ఛైర్మన్ ఎంజిఎన్‌సిఆర్ఇ, ప్రత్యేక అతిథిగా వర్శిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల, కార్యశాల సంచాలకులు ఆచార్య జి.ఎల్.నారాయణప్ప, ఉప సంచాలకులు ఆచార్య వి.లోనాథ తదితరులు పాల్గొన్నారు.

**- డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్‌ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**

